నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
4 ఫిబ్రవరి
2024
పేజీలు 10
## అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# పకడ్బందీగా ఏర్పాట్లు



- 5న నర్సింగ్ కళాశాలకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిచే శంకుస్థాపన
- ఆదివారం ట్రయిల్ నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం నర్సింగ్ కళాశాల శంకుస్థాపన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మిగతా 2లో



## నేడు జనసేనలో చేరనున్న బాలశౌరి

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేనిబాలశౌరి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో నేడు పార్టీలో చేరు సందర్భాన్ని పురస్కరించుకొని 100 కార్లు 10 బస్సులతో మచిలీపట్నం మిగతా 2లో...

## ఎంపీని కలిసిన బోనబోయిన



2

## గుంటూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ వహీద్



గుంటూరు జిల్లానేటి దినపత్రిక సూర్య బ్యూరో: గుంటూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి షేక్ అబ్దుల్ వహీద్ శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడలోని రాష్ట్ర పీసీసీ ఆఫీసులో ఫియానా బోస్ కు తన అప్లికేషన్ ఫారం ఇవ్వటం జరిగింది. 2014 పార్లమెంట్ వివరాలు 2లో

# రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి



- 9 నాటికి ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి
- వివరాల నమోదులో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశం

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద లబ్దిదారులకు మంజూరు చేసిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలక్టరేట్ నుండి సబ్ 2లో

# బీజేపీ ప్రభుత్వం రావాలి

- ఘనంగా గ్రామ చలో కార్యక్రమం
- హాజరైన పలువురు బీజేపీ నాయకులు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఎంతో ఉందని ఆ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. రాష్ట్ర బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం గ్రామ చలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గుంటూరులోని రాష్ట్ర బీజేపీ సినియర్ నాయకులు డాక్టర్ కే భగవాన్ దాస్ ఇంటి వద్ద శ్రీశైలం కాలనీ వెంగళాయ పాలెం వరకు సాగింది. గుంటూరులో ఉదయం 10:30కి ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా భగవాన్ దాస్ తన ఇంటి వద్ద దిమ్మె కట్టించి జండా దిమ్మెను ఏర్పాటు చేశారు. హైలెట్‌గా వాల్ పోస్టర్ తో కేంద్రంలో మరొకసారి, మిగతా 2లో...



# మోగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

- కొత్త డ్రామాకు తెరతీసిన సీఎం
- మరోసారి వంచించడానికి సిద్ధం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులకు విడుదల చేసింది మోగా డీఎస్సీ కాదు, దగా డీఎస్సీ అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు అన్నారు. శనివారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు విలేకరులతో 2 లో..

## మీ పిల్లలకు ఇలాగే చేస్తారా.?



సీఎం మీటింగ్ కోసం పరీక్ష వాయిదా దారుణం

వివరాలు 4లో...

## గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే సౌమ్య

వివరాలు 4లో..

(మొదటిపేజీ తరువాయి)



## నేడు జనసేనలో చేరనున్న బాలశౌరి

నియోజవర్గం నుండి మంగళగిరి రాష్ట్రపార్టీ కార్యాలయానికి జన శ్రేణుల ప్రయాణ ఏర్పాటు చేశామని ఇంచార్జ్ బండిరామకృష్ణ తెలిపారు. మధ్యాహ్నం మచిలీపట్నం కార్యాలయంలో జనసైనికులకు భోజన ఏర్పాటు చేశామని భోజనాల అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మచిలీపట్నం కార్యాలయం నుండి ర్యాలీగా రేవతిసెంటర్, కోనేరు సెంటర్, మూడు స్తంభాల సెంటర్ మీదుగా మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని బండి రామకృష్ణ తెలిపారు. గుంటూరు నుండి ర్యాలీగా బయలుదేరి వల్లభనేని బాలశౌరి సాయంత్రం 4.30 ని॥లకు మంగళగిరి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకుంటారని అన్నారు. వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున జనశ్రేణులు రాష్ట్ర పార్టీ కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు శ్రీపతివాకాలరావు, గడ్డంరాజు, మహమ్మద్ సమీర్, జన్ను నాగరాజు, మోకారవి, కూనపురెడ్డిప్రసాద్, ఈవనమణిబాబు, కర్రి మహేశ్, కొండిశెట్టిహర్ష, కొల్లపల్లి గణేష్, వేములచక్రి పాల్గొన్నారు.

### ఎంపీ బాలశౌరినీ కలిసిన బోనబోయిన



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు నగరం లో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని శనివారం వారి నివా సంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియో జకవర్గ సమన్వయకర్త బోన బోయిన శ్రీనివాస్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ వ్యవహా రాలపై ఇరువురు చర్చించారు. బోనబోయిన వెంట గుంటూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

### గుంటూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా షేక్ అబ్దుల్ వహీద్




అభ్యర్థిగా అబ్దుల్ వహీద్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చారు. వహీద్ గత పది సంవత్సరా లుగా "సుభాన్ చారిటబుల్ ట్రస్ట్ "ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పలు జిల్లాలకు ఇన్చార్జిగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో ముస్లిం సమాజంలో ఈయన గట్టి పట్టు ఉన్న మనిషి. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయటానికి తన వంతు కష్టపడతానని, గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండానే గతంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ లేకపోయినా ఆర్థికంగా నష్టపోయి కూడా ప్రజా సేవకే పరితపించి పనిచేసిన ఘన చరిత్ర తమ ఒక్కరికే ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానిక పార్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తుంటాయని అటువంటివారిని నమ్ముకోవడం వలన శాశ్వతమైన పరిష్కారాలు లభించమని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కొనుగోలు చేసే చిన్న చిన్న వస్తువులకు, ఇళ్లకు కూడా నాలుగు రోజు మందికగా శాశ్వతంగా ఉండాలని కోరుకుంటారని అటువంటి ఆలోచనలు కలిగిన వ్యక్తులుగా మనమందరం శాశ్వతమైన పరిష్కారం చూపి ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం కాంగ్రెస్ పార్టీకి పోరు వైభవం తీసుకురావడం కోసం ప్రతి ఒక్కరం సైనికుల పని చేయాల్సిన ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## బీజేపీ ప్రభుత్వం రావాలి

ఆంధ్రాలో ఈసారి వచ్చే ఎన్నికల్లో బీజేపీ సర్కార్ ప్ అధికారంలోకి రావాలని భాజపా నాయకులు కోరారు. దిమ్మెపై బీజేపీ కమలం గుర్తును వేయించారు. ఈ గుర్తు ఎంతో ఆకర్షణీయంగా ఉంది. జెండాను బీజేపీ నాయకులు పాండురంగ విటల్ ఎగురవేశారు ఈ కార్యక్రమంలో మండల ఏపీ నాయకులు అందరూ పాల్గొన్నారు. దీని ప్రాధాన్యత గురించి చంద్రశేఖర్ వివరించారు ఈ కార్యక్రమం మొత్తాన్ని మండల బీజేపీ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు నాగిరెడ్డి, శేష సాయి , దర్శనం శ్రీనివాస్ ధారా అంబేద్కర్ , రాము , సునీల్, మండల కన్వీ నర్ కన్నా రవిదేవరాజా తదితరులు హాజరై విజయవంతం చేశారు.

# రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



కలెక్టర్, ఆర్డీఓ, యంపీడీఓ లు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ల పథకం ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్, డా.వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ, కుల గణన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 27 వ తేది నుండి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ రాష్ట్ర వ్యాప్తంగా మొదలు అయిందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఫిబ్రవరి 9 నాటికి పూర్తి చేయాలన్నారు. పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కు సంబంధించి జిల్లాలో 1,46,280 మంది లబ్దిదారులను మ్యాపింగ్ చేయవలసి వుండగా, 1,36,044 మందిని మ్యాపింగ్ చేయడం జరిగిందని, 10,236 మందిని మ్యాపింగ్ చేయవలసి వుందని తెలిపారు. డేటా రిఫ్లెక్ట్ అయి రిజిస్ట్రేషన్ కాని వాటిని వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. వీఆర్ఓ లు సంబంధిత సచివాలయల్లో ప్రత్యక్షంగా విధుల్లో వుండేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేపట్టాలని, సర్వే, ప్లాట్ నెంబర్లు, పేర్లు వివరాల నమోదులో తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ఆయా మండలాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల పట్టాల డేటా, లబ్దిదారుల వివరాలు వారికి కేటాయించిన ప్లాట్లు తదితర అంశాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంలో సంయుక్త కలెక్టర్ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందన్నారు. తాడేపల్లి పంపిణీ చేయవలసిన 3,777 వైయస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులను వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య చికిత్సకు ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా అందించే నగదు పరిమితి రూ. 5 లక్షల నుండి 25 లక్షల వరకు పెంచడం జరిగిందని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయలన్నారు. వైద్య కార్డులు పంపిణీ చేసేటప్పుడు ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎం లు ఆరోగ్యశ్రీ యాప్ ను మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ఈకెవివైసీ త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ కులగణన పై సమీక్షించి సూచనలు అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ జి. రాజాకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, ఆర్డిఓ శ్రీఖర్, యంపీడీఓ లు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# మోగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరతీసి నిరుద్యోగులను మరోసారి వంచించడానికి సిద్దం అయ్యాడన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదిన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఈ ఐదు సంవత్సరాల్లో జగన్‌మోహన్‌రెడ్డి చేసింది ఏమీ లేదని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ ఖాళీలను గుర్తించిందని, నేడు జగన్‌మోహన్‌రెడ్డి కేవలం 6100 పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీరు చల్లే విధంగా బోత్స కల్లిబిల్లి కబుర్లు చెబుతు న్నాడని, దేశ వ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే మన రాష్ట్రం 24 శాతం ఉందని, యువతను వంచించి రాష్ట్ర నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌మోహ న్‌రెడ్డి మార్చారని, కల్తి మధ్యం అమ్మకాల్లో మధ్యాంధ్రప్రదేశ్‌గా, గంజాయి ఉత్పత్తిలో నెం 1 స్థానంలో ఉంచి గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత రాష్ట్రంలో బలన్మరణానికి పాల్పడుతున్నారని, రాష్ట్రంలో గంజాయి, కల్తీ మధ్యం తాగి యువత సైకోలుగా మారుతున్నారని, ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు వెలుతున్నారని, టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మారిస్తే జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ గంజాయి పట్టుబడిన దాఖలాలు లేవని, ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అని అధికార వై.కా.పా కనుసన్నల్లోనే గంజాయి స్మగ్లింగ్ జరుగుతుందన్నారు. గంజాయి మత్తులో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని, నాయకులతో పాటు అధికారులు కూడా గంజాయి రవాణాకి పాల్పడుతూ కాకినాడ పోలీసులు 22 కేజీల గంజాయితీ హైదరాబాదు పోలీసులకు చిక్కి గంజాయి స్మగ్లర్‌గా మారారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఇది ఒక నిదర్శం అన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్ మీడియట్ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకుంటున్నారని జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయడం దారుణం అన్నారు. విద్యార్థులకు జగన్‌రెడ్డి సైకో మామ గా తయారు అయ్యాడని వెంటనే మోగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాసం చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాంమోహన్‌రావు, మండల రాంమోహన్‌రావు, మేడికొండ విజయ్, పులిగడ్డ నాంచారయ్య, కొండవీటి గోవిందు, రేపల్లె మాధవరావు, కొండవీటి పాండు రంగారావు, రేపల్లె అంకినీడు, కౌతవరపు వెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

### గ్రంధాలయానికి గ్రూప్ 2 పుస్తకాలు వితరణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ తహశీల్ధార్ ఎల్.వి.ఎస్ రామకృష్ణ ప్రథమ శ్రేణి గ్రంధాలయానికి గ్రూప్ 2 కు సంబంధించిన పుస్తకాలను ప్రథమశ్రేణి శాఖా గ్రంధాలయ అధికారి జె ప్రభుదాసుకు శనివారం అందచేశారు. గ్రంధాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బదలీపై వెలుతున్న తహశీల్ధార్ రామకృష్ణకు దుసాలువా, పూలమాలతో చిరుసత్కారం నిర్వహించారు. ఈ సత్కార సభలో గ్రంధాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ పార్లమెంటేరియన్ లాల్ కృష్ణ అద్వాన్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉత్తమ పార్లమెంటేరియన్ లాల్ కృష్ణ అద్వాని భారత రత్న అందుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ అవనిగడ్డ నియోజకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలియ చేశారు. శనివారం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నేతలైన తుంగల వెంకట గిరి, భూపతి సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ భారతదేశానికి చేసిన సేవలకు కేంద్రం గుర్తించి భారతరత్న ఇవ్వడం సుభ సూచికం అన్నారు. అద్వాని జన సంఘ్, ఆర్.ఎస్.ఎస్ కేంద్ర మంత్రిగా జనతా పార్టీలో పనిచేసిన సేవలను గుర్తించారని, ఇందుకు గానూ భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న తీసుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రామ మందిర నిర్మాణం కోసం దేశం మొత్తం రధ యాత్ర చేసి భారతదేశ ప్రజల కలను సాకారం చేయడం కోసం అద్వాని చేసిన కృషిని మరువలేనిది అని అన్నారు.

### ఈ నెల 8న మచిలీపట్నంలో మెగా జాబ్ మేళా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 8వ తేదీ అనగా గురువారం మచిలీపట్నం లోని పవిత్ర డిగ్రీ కాలేజీ అవరణలో మేగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు, నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మెగా జాబ్ మేళాలో వరుణ్ మోటార్లు ప్రైవేట్ లిమిటెడ్,)బి జెడ్ ఫిన్సర్వ్,)రిలయన్స్ జియ,)పాపులర్ సో మార్ట్,)నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్,)హెచ్1హెచ్ అర్,మెడ్ ప్లస్ ఫార్మసీ, శ్రీరామ్ ఫైనాన్స్ ముత్తూట్ ఫైనాన్స్,క్యాలిబర్,వాల్మార్ట్, నోఓటల్, మురళి ఫార్చ్యూన్ హోటల్, ఆదిత్య ఫార్మసీ, ఎఫ్టానిక్స్, స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ లిమిటెడ్ తదితర కంపెనీల్లో పలు పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున జిల్లాలోని పదవ తరగతి ఐటీఐ,డిప్లొమా ఇన్ మెకానిక్స్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 సం.లు నుండి 35 సం.లు లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా, ధృవ పత్రాలు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా ఇంట ర్వ్యూకి హాజరు కావాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12,000 నుండి 20,000/-వరకు వేతనం లభిస్తుంది అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్సైట్లో వివరాలను నమోదు చేసుకోగలరు అని తెలిపారు. ఇతర వివరాలకు 8142416211 నెంబర్ కి సంప్రదించవచ్చు చెప్పారు.

### మత్స్యకారుల సీట్ల కేటాయింపు ముందుగానే తేల్చాలి.

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల ముందు మత్స్యకారుల సీట్ల కేటాయింపు ముందుగానే తేల్చాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. శనివారం ఆయన మత్స్య భవనంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 20 నుండి 30 అసెంబ్లీ, 4 పార్లమెంటు నియోజకవర్గాలలో సీట్లు గెలుపు, ఓటములను నిర్ణయించే మత్స్యకారులకు రాజకీయ పార్టీలు 2,3 అసెంబ్లీ సీట్లు కేటాయించి సరిపెట్టడం పట్ల నాగాం జనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రతిపాధికన సీట్లు కేటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించే రాజకీయ పార్టీకే తాము మద్దతు ఇస్తామని అన్నారు. రాష్ట్ర జనాభాలో సుమారు 10 శాతంగా ఉన్న మత్స్యకారులకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లను ముందుగానే కేటాయించి తేల్చాలని అన్నారు.

# విజయవంతంగా లింబ్ సాల్వేజ్ శస్త్రచికిత్స





**విజయవాడ, మేజర్ న్యూస్ :** పునరావృత మయ్యే ప్రాణాంతక పెరిఫెరల్ నెర్వ్ షీత్ ట్యూమర్ నుండి 60 ఏళ్ల పురుషుడిని కాపాడింది విజయవాడ 2023 – విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ), కానూరు 60 ఏళ్ల పురుషుడిపై లింబ్ సాల్వేజ్ సర్జరీగా పిలువబడే అత్యంత క్లిష్టమైన ఫ్లాప్ రీకన్స్ట్రక్షన్‌తో భారీ కాన్సర్ కణితిని విజయవంతంగా తొలగించింది. రోగి ఎడమ భుజం, దిగువ మెడ ప్రాంతంలో అల్సెరోప్రొలిఫెరేటివ్ కణితి ని కలిగి ఉన్నాడు, అతనికి గతంలో అంటే, 2015లో ఆపరేషన్ జరిగింది, పునరావృత ప్రాణాంతక పెరిఫెరాల్ నెర్వ్ షీత్ ట్యూమర్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయింది. ఏఓఐలో డాక్టర్ విజయ్ కోడూరు, డాక్టర్ శ్రీకాంత్ కె నేతృత్వంలోని నిష్ణాతులైన శస్త్ర చికిత్స బృందం సమగ్ర మైన రీతిలో శస్త్రచికిత్సా విధానాన్ని నిర్వహించింది. డాక్టర్ ఉమ, డాక్టర్ మృదులతో కూడిన అనస్థీషియా బృందం విజయవంతంగా, సజావుగా శస్త్రచికిత్స జరగటం లో కీలక పాత్ర పోషించింది. ఏఓఐ వద్ద సర్జికల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ విజయ్ కోడూరు మాట్లాడుతూ, "పునరావృతమైన ప్రాణాంతక పెరిఫెరాల్ నెర్వ్ షీత్ ట్యూమర్ తొలగించటం కోసం లింబ్ సాల్వేజ్ సర్జరీ చేయడానికి ప్రణాళిక, ఖచ్చితత్వాన్ని అవసరం. మా మల్టీడిసిప్లినరీ బృందం, మెరుగైన పునరుద్ధరణ, ఆంకోలాజికల్ ఫలితాలే లక్ష్యంగా కాన్సర్ కణితిని తొలగించటానికి సమన్వయంతో పనిచేసింది" అని అన్నారు. ఏఓఐ యొక్క ఆర్‌సిఓఓ, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ "ఈ సంక్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేయడం, అధునాతన వైద్య సంరక్షణను అందించడంలో ఏఓఐ యొక్క నిబద్ధతను, సవాలుతో కూడిన కేసులను పరిష్కరించడంలో నైపుణ్యాన్ని వెల్లడి చేస్తుంది. మా బృందం యొక్క అంకితభావం, మా శస్త్రచికిత్స, అనస్థీషియా బృందాల సహకార ప్రయత్నాలు రోగి సంరక్షణలో శ్రేష్ఠతకు మా ప్రయత్నాలకు ఉదాహరణ " అని అన్నారు. రోగి ప్రస్తుతం శస్త్రచికిత్స అనంతర చికిత్సలో ఉన్నాడు, సమగ్ర చికిత్స ప్రణాళికలో భాగంగా అతనికి కీమోథెరపీని ప్రారంభించారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్స ప్రయత్నం వైద్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో, సవాలుగా ఉన్న కేసులలో అనుకూలమైన ఫలితాలను సాధించడంలో ఏఓఐ యొక్క అంకితభావాన్ని నొక్కి చెబుతుంది,, ఈ ప్రాంతంలో ఆంకోలాజికల్ చికిత్సలలో అగ్రగామిగా దాని స్థానాన్ని పునరుద్ఘాటిస్తుంది. విజయవాడలోని కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్, క్యాన్సర్ చికిత్సలో అగ్రగామి పురోగతికి అంకితం చేయబడింది, అవసరమైన రోగులకు ప్రపంచ స్థాయి చికిత్సా ఎంపికల లభ్యతను నిర్ధారిస్తుంది. విజయవాడ – కానూరులోని నాగార్జున క్యాన్సర్ సెంటర్‌లో ఉన్న అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ) ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రులలో ఒకటి, ఈ ప్రాంతంలో విస్తృతమైన క్యాన్సర్ చికిత్స సేవలను అందిస్తోంది. ఇంటర్నేషనల్ ట్యూమర్ బోర్డ్ యొక్క ఎలైట్ గ్లోబల్ నెట్‌వర్క్‌లో గర్వించదగిన సభ్యునిగా, విజయవాడ – కానూరులోని ఏఓఐ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య నిపుణులతో సన్నిహితంగా కలిసి పనిచేస్తుంది, మా రోగులకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యంత అధునాతన, సమాచార చికిత్స ఎంపికలు అందేలా చూస్తుంది. ఏఓఐ విజయవాడ – కానూరు అంకితమైన సేవల శ్రేణిలో ప్రత్యేకత కలిగి ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ఆసుపత్రి లలో ఒకటి. శ్రేష్ఠతకు కట్టుబడి, ఏఓఐ క్లినికల్ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికత, కారుణ్య సంరక్షణను మిళితం చేసి ఈ ప్రాంతంలో అత్యున్నత స్థాయి క్యాన్సర్ చికిత్సను అందిస్తుంది.

## రెవిన్యూ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

### తహసీల్దార్ హత్య ప్రభుత్వ హత్య



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** విశాఖ జిల్లా రూరల్ తహసీల్దార్ సమబాల రమణయ్య దారుణ హత్య ప్రభుత్వ మర్డర్ గానే భావించాలని జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లంకిశెట్టి బాలాజీ అన్నారు. కేవలం చట్ట వ్యతిరేక చర్యలను ఎదుర్కొన్న తహసీల్దార్ ను బదిలీ చేయడంతో పాటు ఇంటి ముందే దారుణంగా చంపివేయడం జరిగిందని బాలాజీ అన్నారు. ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని బాలాజీ డిమాండ్ చేశారు. రమణయ్య కుటుంబానికి 5 కోట్ల రూపాయలు చెల్లించి కుటుంబానికి గెజిటెడ్ ర్యాంక్ పోస్ట్ ఉద్యోగాన్ని ముఖ్యమంత్రి ప్రకటించాలని బాలాజీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాఫియా గ్యాంగ్ పెరిగిపోయిందని, తన రెవెన్యూ పరిధిలో మాఫియాని ఎదుర్కొన్నందుకు తాసిల్దారును దారుణంగా హత్య చేశారని బాలాజీ అన్నారు. నీతి నిజాయితీగా పదవికి వన్నె తెచ్చేవిధంగా పనిచేస్తున్న తహసీల్దార్ రమణయ్య ను హత్య చేయడం దారుణమని బాలాజీ అన్నారు. ముద్దాయలు, సూత్రదారులుని తక్షణమే అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లో కేసు విచారణ జరిపించి 302 ఐపిసి కింద ముద్దాయిలకు ఉరిశిక్ష విధించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఈ దురదృష్ట సంఘటనపై స్పందించాలని కుటుంబానికి అండగా నిలవాలని బాలాజీ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ తరపున రమణయ్య కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

## 5న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా



**నందివాడ మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 5వ తేదీ సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుంది. ఇప్పుడున్న ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేము అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు జీతం ఉద్యోగం భద్రత ఇస్తామని అనేక వాగ్దానాలు చేశారు, ఏ ఒక్క వాగ్దానం అమలు కాక ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 3000 రూపాయలే ఇప్పటికి కొనసాగిస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు డిమాండ్ చేస్తున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి తెలిపారు. శనివారం నందివాడ మండల ఎంఈఓ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది,ధర్నాలో పాల్గొంటామని మధ్యాహ్న కార్మికులందరూ చెప్పడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం కార్మికులందరూ సోమవారం కలెక్టరేట్ ముందు జరగబోయే ధర్నాలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంట ధనశ్రీ, జి కుమారి,వెంకటేశ్వరమ్మ, ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## బుసక తవ్వకాలను అడ్డుకున్న రైతులు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** నడకుదురు రేవులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న తవ్వకాలను రైతులు అడ్డుకున్నారు. రాత్రి సమయంలో తవ్వకాలు జరుగుతుండటంతో నడకుదురు, పురిటిగడ్డ, రాముడుపాలెం గ్రామాలకు చెందిన సుమారు 20 మంది రైతులు.. యువకులు శుక్రవారం రాత్రి తవ్వకాలు జరిగే ప్రదేశానికి వెళ్లారు. రాత్రి వేళల్లో తవ్వకాలు ఏమిటని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరపటానికి వీల్లేదనీ, పంట పొలాలకు దగ్గరగా తవ్వకా లు చేపట్టడం ద్వారా భూగర్భజలాలకు ముప్పు ఏర్పడుతుం దనీ, తవ్వకాలు నిలుపుదల చేయాలని పట్టుపట్టారు. రేవులో ఏడు టిప్పటర్లు లోడై ఉండటంతో టిప్పర్లలో బుసకను రేవులోనే అన్లోడ్ చేయించారు. బుసక అన్లోడ్ చేసేందుకు తొలుత ఒప్పుకోనప్పటికీ రైతులు పట్టుబట్టడంతో ఎట్టకేలకు అన్లోడ్ చేసి టిప్పటర్లు వెళ్లిపోయాయి. రేవులో ఉన్న ప్రొక్లెయిన్ను వెళ్లిపోవాల్సిందిగా కోరగా, లారీలో వెళ్లాల్సి ఉందనీ.. ఉదయాన్నే తీసుకువెళతామని చెప్పిన డ్రైవర్ తవ్వకం జరిగే ప్రదేశం నుంచీ మిషన్ ను వెనక్కు తీసుకురావటంతో రైతులు తిరిగివచ్చేశారు. లేఅవుట్ పేరుతో బుసక విక్రయాలు లే అవుట్ పేరు చెప్పి బుసకను బయటకు విక్రయిస్తున్నారని రైతులు తెలిపారు. బుసక తవ్వకాలపై ప్రశ్నించగా పాగోలు జగనన్న లే అవుట్కు తోలుతున్నామని చెబుతున్నారనీ, లే అవుట్ కంటే ఎక్కువగా బయటకే తరలిస్తున్నారని ఆరోపించారు. తవ్వకాలను పరిశీలించిన టీడీపీ నేతలు నడకుదురు రేవులో బుసక తవ్వకాలు జరగటంతో టీడీపీ నేతలు మోర్ల రాంబాబు, పరుచూరి సురేష్ బాబు, కైతేపల్లి శ్రీనివాసరావు, పరిశే మౌళి, రాజులపాటి జగదీష్లు శనివారం మధ్యాహ్నం నడకుదురు రేవులోకి వెళ్లి తవ్వకాలు జరిపిన ప్రదేశాన్ని తరలించారు. అర్ధరాత్రి ఇవతలకు వచ్చేసిన ప్రొక్లెయిన్ తిరిగి బాటను సరిచేసు కుంటూ కనిపించేసరికి రైతులు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తో చెలగాటం ఆడటం మంచిది కాదనీ, మరోసారి తవ్వకాలు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దీంతో డ్రైవర్లు అక్కడి నుంచీ వెళ్లిపోయారు.



## సిద్ధార్థ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు

### వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. కంచర్ల సుధాకర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** విజయవాడలోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కంచర్ల సుధాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆడియో టెక్నీషియన్ 1 (ఒకటి), రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్1(ఒకటి), స్పీచ్ థెరపిస్ట్ 2 (రెండు), సి-ఆర్మ్ టెక్నీషియన్ 2( రెండు), ఓటి టెక్నీషియన్ 5 ( ఐదు), ఈఈజీ టెక్నీషియన్ 2 (రెండు), డయాలసిస్ టెక్నీషియన్ 2(రెండు), జనరల్ డ్యూటీ అటెండెంట్ 17 ( పదిహేడు), సిటీ టెక్నీషియన్ 3 (మూడు), క్లినికల్ ఫార్మసిస్ట్ 1(ఒకటి), స్టోర్ కీపర్ కం క్లర్క్ 3 (మూడు), ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్ లీ 6 (ఆరు), మేల్ నర్సింగ్ ఆర్డర్ లీ 3 (మూడు), అటెండర్స్ 3 (మూడు) మొత్తం 50 పోస్టులకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://www.smcvja.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపల్ సుధాకర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విజయవాడలో పీఎంజె జ్యువెల్స్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దక్షిణ భారత దేశంలోనే అత్యుత్తమమైన ఆభరణాల బ్రాండ్‌గా పేరొందిన పిఎంజె జ్యువెల్స్, విజయవాడలో బిగ్గెస్ట్ హాఫ్ శారీ అండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ఫిబ్రవరి 5 నుండి ఫిబ్రవరి 7 వరకు బందర్ రోడ్ రోడ్‌లోని వివంత హోటల్‌లో నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవం 10,000ం హస్తకళలతో రూపొందించిన డిజైన్‌లను ప్రదర్శిస్తుందని హామీ ఇచ్చింది, ఇందులో మునుపెన్నడూ చూడని హాఫ్ చీర సెట్‌లు, మిరుమిట్లు గొలిపే వజ్రాలు, సంపన్నమైన బంగారంతో కూడిన క్లిష్టమైన వివాహ ఆభరణాలు ఉన్నాయి. సాంప్రదాయక దయ, సమకాలీన గాంభీర్యం కలగలిసి ఆధునిక వధువును ఆకర్షించేలా రూపొందించబడిన సున్నితమైన హాఫ్ చీరల సేకరణపై ఎగ్జిబిషన్ యొక్క ప్రత్యేక ఆకర్షణ ఉంటుంది. మీరు పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెట్, ప్రత్యేక సందర్భం కోసం స్టేట్‌మెంట్ పీస్ లేదా రోజువారీ లైట్ వేర్ క్రియేషన్స్ కోసం వెతుకుతున్నా, పిఎంజె జ్యువెల్స్‌లో ప్రతి ఒక్కరికీ ఏదో ఉంది. ఎగ్జిబిషన్ దృశ్యమాన ఆనందాన్ని మాత్రమే కాదు, హాజరైన వారికి ఈ చక్కటి చేతితో తయారు చేసిన వాటిని చూసేందుకు, కొనుగోలు చేయడానికి ఒక సువర్ణావకాశం కూడా అవుతుంది.

## సిద్ధం సభకు తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



**నందిగామ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** పట్టణంలో పలు ప్రాంతాల నుంచి, 18 వ వార్డు నుండి ఏలూరులో సీఎం జగనన్న "సిద్ధం" సభకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ముందుగా డి.వి.ఆర్.కాలనీ లోని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ, వార్డు ఇన్చార్జి బండారు వెంకటరావు అర్పించారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు,ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున ఏలూరు సభకు వెళ్తున్నామని అన్నారు. 175 స్థానాలకు 175 గెలుస్తామని.. జగనన్న విప్లవాత్మక పరిపాలనతో.. అందించిన సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాలు ఉనికిని కోల్పోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంగా బస్సు నడుపుతూ సీఎం సభకు బయలుదేరిన నాని





**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు మచిలీపట్నం వైయస్ఆర్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తున్న పేర్ని నాని. కార్యకర్తలు తో కలిసి తానే స్వయంగా బస్సు నడుపుతూ సీఎం సభకు బయలు దేరారు. పేర్ని నాని తో పాటు మచిలీపట్నం నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలివెళ్లారు.

## మీ పిల్లలకు ఇలాగే చేస్తారా.?

### సీఎం మీటింగ్ కోసం పరీక్ష వాయిదా దారుణం



**గన్నవరం, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రాజకీయ బహిరంగ సభ కోసం ఇంటర్మీడియెట్ పరీక్షను వాయిదా వేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవటం దారుణమని గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వతీరుపై ధ్వజమెత్తారు. ఇప్పటి వరకు పాఠశాలలకు సెలవులు ఇచ్చేవారని ఇప్పుడు ఏకంగా పబ్లిక్ పరీక్షనే వాయిదా వేయటం చూస్తుంటే విద్యా వ్యవస్థ పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం అవుతుందని శనివారం ఓ ప్రకటన్లో ఎద్దేవా చేశారు. మీ రాజకీయ సమావేశం కోసం విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెడతారా మీ పిల్లలకు ఇలాగె చేస్తారా అని విద్యాశాఖా మంత్రి బొత్సను సూటిగా ప్రశ్నించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆఘమేఘాల మీద డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నారని ఈ ప్రభుత్వం వచ్చి ఐదు ఏళ్ళు అవుతుంటే ఇప్పుడు నిరుద్యోగులు గుర్తుకు వచ్చారా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 50892 పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6100 పోస్టులు భర్తీ చేస్తామంటూ నిరుద్యోగులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నిప్పులు చెరిగారు. టీడీపీ హయాంలో ఐటీ హబ్ గా ఉన్న రాష్ట్రాన్ని ఈ ప్రభుత్వం గంజాయి హబ్ గా మార్చిందని, ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు మన రాష్ట్రంలోనే ఉంటున్నాయని ఇది పాలనా వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. పోలీసులే గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడటం చూస్తుంటే ప్రజాప్రతినిధుల అండదండలతోనే గంజాయి రవాణా జరుగుతుందన్న అనుమానం నిజమని నిరూపిత మయ్యిందన్నారు. ఈ పాలనపై విసుగెత్తిన ప్రజలు టీడీపీ కి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మరో మూడు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే నిరుద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో శనివారం ఇప్పుడు ప్రకటిస్తున్న దగా డిఎస్సి, ఆంధ్రప్రదేశ్ లో గంజాయి సాగు రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు ఇంటర్మీడియెట్ పరీక్షలను సైతం వాయిదా వేయడాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఖండించారు. పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీసాడు.జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగున్నరేళ్లు జగన్ చేసింది ఏం లేదు..జగన్ నిర్వాకంతో దేశవ్యాప్తంగా 11శాతం నిరుద్యోగం ఉంటే ఏపీలో 24 శాతం ఉంది.టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్ గా మార్చితే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్ గా మార్చారు.దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం.టీడీపీ పాలనలో ఏపీ పెట్టుబడుల్లో ప్రథమ స్థానంలో ఉంటే.. నేడు గంజాయి రవాణాలో ప్రథమ స్థానంలో ఉంది.జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణం.జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే అని ప్రశ్నించారు.సభ కోసం 5 లక్షల మంది విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదని, జగన్ సభ కోసం విద్యార్థుల పరీక్షను వాయిదా వేయడం దారుణం అన్నారు.

## కంచికచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ఎ. దీప్తి



**కంచికచర్ల ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి గా ఎ. దీప్తి శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా తాడికొండ ఎంపీడీవో గా పని చేస్తూ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఏ. దీప్తి ఎంపీడీవో గా కంచికచర్ల వచ్చారు. ఈ బదిలీల్లో భాగంగా తౌలత నరసరావుపేట ఎంపీడీవో ఎన్. వెంకటేశ్వర్లరావు గురువారం కంచికచర్ల ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా నుండి చంద్రర్లపాడు ఎంపీడీవో గా బదిలీ అయిన దీప్తి, మోడిఫైడ్ ఆర్డర్స్ ద్వారా కంచికచర్ల ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఆమెను వైస్ ఎంపీపీ బండి మల్లికార్జున రావు సూపరిండెంట్ బాల శంకర్, సీనియర్ అసిస్టెంట్ పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించారు ఇప్పటివరకు ఇక్కడ ఎంపీడీవో పనిచేసిన కె. శిల్ప తెనాలి ఎంపీడీవో గా బదిలీ అయ్యారు.

# కబ్జా చేసిన భూములను హక్కుదారులకు అప్పగిస్తాం

### గుడివాడ నియోజకవర్గంలో మార్పు సుస్పష్టమని ప్రకటన

### గుడ్లవల్లేరు మండలంలోని పసుబొట్లవానిపాలెంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కింద టీడీపీ నాయకుల పర్యటన



**గుడివాడ, మేజర్ న్యూస్:** కొడాలి నాని అవినీతిని కక్కించి, కబ్జా చేసిన భూములను హక్కుదారులకు అప్పగిస్తామని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని పసుబొట్లవానిపాలెంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కింద టీడీపీ నాయకులు పర్యటించారు. ఇంటింటికీ తిరిగి టీడీపీ తెచ్చిన ప్రజారంజకంగా మినీ మేనిఫెస్టోను నాయకులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే విధులు ఏంటో తెలియని వ్యక్తి, మనకు ఎమ్మెల్యేగా ఉండడం దౌర్భాగ్యమన్నారు. ఎక్కడ ఇసుక మట్టి దొరుకుతుందా దోచేద్దాం, అనువైన స్థలం ఎక్కడ ఉంది పేకాట క్లబ్బులు పెట్టేద్దాం, ఇదే మన ఎమ్మెల్యే చేసే పనులని విమర్శించారు. గుడివాడలో టిడిపికు ఈసారి వచ్చే మెజార్టీను చూస్తే వైకాపా నేతల కళ్ళు బైర్లు కమ్ముతాయని జోస్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ టీడీపీతో అభివృద్ధి సాధ్యమని, వచ్చేఎన్నికల్లో ప్రతీఒక్కరూ టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ 20ఏళ్లుగా ప్రతి ఒక్కరిని తిట్టడం తప్ప, గుడివాడ కోసం కొడాలి నని ఏం చేసాడో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడాలంటే టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులను తప్పకుండా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, మండల మహిళా అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి, టిడిపి నాయకులు జంగం మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టి బాబు, వల్లభనేని బాబురావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమూడి యుగంధర్, వడ్లమూడి దేశపతి, యార్లగడ్డ వెంకన్న, కంచర్ల ప్రకాష్, గూడు నాని, ఎర్లంకి పూర్ణ, మద్దాల జోజి, కొల్లి నాంజి, రెళ్ళ నగేష్, బుర్ర నాగేశ్వరరావు, సమ్మెట సాంబయ్య, గౌడ్ రమణ, సందా ప్రసాద్, గణపతి, మరిదు నాగలక్ష్మి నిమ్మగడ్డ శశికళ, దివ్య, జనసేన పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, మండల కార్యదర్శి తూము వెంకటరత్నం, బుల్ల కింగ్,హరి ప్రసాద్, నవీన్ ఇమ్మిడిశెట్టి భాను,చింతా రామకృష్ణ, కొప్పునేని శేష వేణి, మేడ విజయ్, సూరిశెట్టి రాజాబాబు గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.




### మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో

## ముగిసిన అధ్యాపక శిక్షణ శిబిరం

**కంచికచర్ల ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** మిక్ ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ ఈ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ, ఏటిఏఎల్ గుర్తింపు పొందిన అధ్యాపక శిక్షణ శిబిరం శనివారం ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం అడ్వాన్స్ సైబర్ సెక్యూరిటీ అను అంశం పై సోమవారం మొదలై వారం రోజుల పాటు ప్రముఖ అంతర్జాతీయ యద్యూటెక్ సంస్థ, ఎడ్యూ స్కిల్స్ వారి సహకారంతో కొనసాగినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 30 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రారంభ సభలో ఏఐసిటిఈ సలహాదారు డాక్టర్ రమేష్ ఉన్ని కృష్ణన్, ఎడ్యూస్కిల్స్ సీఈవో, వ్యవస్థాపకుడు శుభజిత్ జగదేవ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీ కిరణ్, సి ఎస్ ఈ విభాగం అధిపతి డాక్టర్ దేవర శెట్టి ప్రసాద్, వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎడ్యూస్కిల్స్ అసోసియేట్ డైరెక్టర్ బిబెక్ రంజన్ పర్మానిక్ పాల్గొని అధ్యాపకులకు సర్టిఫికేట్లు జారీ చేశారు.

## ఉత్సాహంగా ఎస్వీఎల్ విద్యా సంస్థలలో సెండ్ ఆఫ్ పార్టీ




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం ఎస్.వి.ఎల్ విద్యా సంస్థలలో నిర్వహించిన సెండ్ ఆఫ్ కార్యక్రమానికి పాలమూరుకు చెందిన ప్రొఫెసర్ రాధాకృష్ణారావు ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యాసంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి. నాగేశ్వరరావుల ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 2023 సంవత్సరంలో 988 మార్కులు సాధించిన తక్కెళ్ళ తేజస్వినికి, ఇంటర్ మొదటి సంవత్సరంలో 483 మార్కులు సాధించి పి భావనకి 4వేల రూపాయల చొప్పున నగదు బహుమతి అందించి వారి తల్లి దండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. మొత్తం మీద ఎస్వీఎల్ విద్యా సంస్థలలో నిర్వహించిన సెండ్ ఆఫ్ పార్టీ ఉత్సాహంగా, ఉల్లాసంగా అదరహో అనేలా నిర్వహించారు.




## నందిగామ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన డీసీపీ కంచి శ్రీనివాసరావు



**నందిగామ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నందిగామ ఏసిపి కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.విజయవాడ రూరల్ డిసిపి కంచి శ్రీనివాసరావు ఐపియస్ నందిగామ కంచికచర్ల చంద్రర్లపాడు పోలీస్ స్టేషన్ లోని కేసుల గురించి వాకబు చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ సీఐ హనీష్, జగ్గయ్యపేట సిఐ యం. జానకిరామ్, నందిగామ రూరల్ సీఐ పి చంద్రశేఖరరావు, నందిగామ ఎస్సై పండు దొర ఎస్సై యం దుర్గ మహేశ్వరరావు, కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, వీరులపాడు ఎస్సై మహేశ్వరుడు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

### కంచికచర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ



**కంచికచర్ల ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ డిసిపి కంచి శ్రీనివాసరావు ఐపియస్ శనివారం కంచికచర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీశారు. అవి పరిష్కార దిశగా పనిచేయాలని తెలిపారు ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖరరావు, ఎస్సై సుబ్రహ్మణ్యం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీకి రాజీనామా చేసిన కాపునాడు అధ్యక్షుడు - రంగా



తుళ్లూరు మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి పార్టీకి రాజధాని ప్రాంతానికి చెందిన దాసరి రంగారావు శనివారం రాజీనామా చేశారు ఈ సందర్భంగా ఆయన తుళ్లూరులో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామని అన్నారు దానిలో భాగంగానే తాడికొండ మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ గా పని చేసామన్నారు అయితే వైఎస్ఆర్సిపి నిర్ణయాలు సరిగ్గా లేవన్నారు మూడు రాజధానులు నిర్ణయంతో పాటు సంక్షేమం అభివృద్ధి కుంటుపడ్డాయని ఈ ప్రాంతాన్ని ధ్వంసం చేద్దామనుకుంటున్న వైఎస్సార్సీపీకి ఎందుకు పనిచేయాలని ఆవేదనతో రాజీనా మా చేస్తున్నానన్నారు తాడికొండ నియోజక వర్గ కాపునాడు అధ్యక్షుడిగా పని చేస్తున్నామని వైఎస్సార్సీపీలో కాపులకు ప్రాధాన్యత కొరబడిందన్నారు కాపు కార్పొరేషన్ రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు కాపులకు సామాజికంగా ఆర్థికంగా ఎటువంటి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా వైసీపీ నేతలు కొంతమంది కాపులను టార్గెట్ చేసుకొని ఇష్టం వచ్చిన విధంగా దూషిస్తున్నారని దాంతో తమ కులానికి అవమానం జరుగుతుందన్న బాధతోనే ఈ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు వైఎస్ఆర్సిపి ప్రాథమిక సభ్యత్వానికి తాడికొండ మార్కెటింగ్ డైరెక్టర్ పదవికి ఈరోజు రాజీనామా చేస్తున్నానని తన రాజీనామా లెటర్ ను గుంటూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్కు అందజేస్తామన్నారు నాతోపాటు నియోజకవర్గ స్థాయిలో కాపు సోదరులు హరిచంద్రపురం గ్రావస్తులు తోటి మిత్రులు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు త్వరలో ఏ రాజకీయ పార్టీలో చేర పోయేది వెల్లడిస్తానన్నారు దాసరి రంగారావుతో పాటు తుళ్లూరు మండల కాపునాడు అధ్యక్షుడు పాలకాయల సురేష్ కూడా రాజీనామా చేశారు.

# ట్రాఫిక్ నిబంధన తప్పనిసరిగా పాటించాలి - డిటిసి షేక్ కరీం



పెదకాకాని మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ లను ధరించాలని, సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ షేక్ కరీం సూచించారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్. ఎస్. ఎస్, సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ షేక్ కరీం హాజరు కాగా ఆర్టీవో మల్లీశ్వరి, సుదీక్ష ఫౌండేషన్ సభ్యురాలు ఆర్ రాజకుమారి, వివిఐటి ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. డిటిసి షేక్ కరీం మాట్లాడుతూ విద్యార్థులు పరిమితికి మించి కళాశాల బస్సులలో ప్రయాణం చేయకూడదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని తెలి పారు. హెల్మెట్, స్టేట్ బెల్ట్ ధారణ ప్రాణానికి రక్షణగా ఉంటుందని అన్నారు. వాటర్ వాహనాలు అధిక వేగంగా నడపటం అత్యంత ప్రమాదకరమని, రాష్ డ్రైవింగ్ సిగ్నల్ జంపింగ్ వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి భక్తాసింగ్, వివిఐటి అధ్యాపకులు శేష మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరులో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం - శివ నాగ మనోహర్ నాయుడు



గుంటూరు, మేజర్ న్యూస్ : అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ ఆర్ అగ్రహారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మెయిన్ రోడ్డు నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నగర పాలక సంస్థ 85 లక్షల యన్ కాప్ నిధులతో నిర్మిస్తున్న సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు మరియు త్రాగునీటి పైపులైన్ పనులను మరియు ఆక్రమణల ను అధికారులు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించి, అధికారులు మరియు స్థానిక ప్రజలతో సమావేశమై అభివృద్ధి పనుల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, ఆర్.అగ్రహారం నందు ఎంతో కాలం క్రితం రోడ్లు డ్రైన్లు వేశారని, ఇప్పుడు అవి శిదిలావస్తకి వచ్చాయని, కావున సదరు ప్రాంతంలో స్థానిక ప్రజావసారాల దృష్ట్యా ప్రజాప్రతినిధుల ఆకాంక్ష మేరకు నూతనంగా రోడ్లు డ్రైన్లు నిర్మించుటకు అనుమతులివ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ లో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్య మని, ఆర్ అగ్రహారం నందు యన్.కేప్ నిధులు 85 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు మరియు త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని, నిర్దేశిత గడువులోపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించకపోతే నిధులు వెనక్కు వెళ్లే అవకాశం ఉందన్నారు. రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణంలో ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, సదరు ఆక్రమణలను స్థానిక ప్రజలే స్వచ్ఛందంగా తొలగించుకొని, నగర పాలక సంస్థ నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని తెలియచేశారు. సదరు ప్రాంతంలో నగర పాలక సంస్థ నిబంధనల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణలో ఉన్న ఆక్రమణల తొలగింపులో స్థానిక ప్రజలకు ఎక్కువగా నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కుల మత పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ,స్థానిక పెద్దలు అశోక్ జైన్,మహావీర్ జైన్,కూనిశెట్టి మదన్,చెక్క వేణు,దర్శి హనుమంతరావు, ఫణీంద్ర,వేలూరి చిట్టిబాబు,వేలూరి రమేష్ బాబు,నూనె కిషోర్,మద్ది రామకృష్ణ,యస్.ఈ సుందర రామిరెడ్డి,డి.ఈ.ఈ లు,ఎ.ఈ లు,పట్టణ ప్రణాళిక అధికారులు సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదగా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ



తెనాలి,మేజర్ న్యూస్: పేదలకు ఇళ్ళు పట్టాలు అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.స్థానిక 32వ వార్డులో ఏళ్ల నుంచి జీవిస్తు పట్టాలు లేక ఇబ్బంది పడుతున్న వారి సమస్యను కౌన్సిలర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన శివకుమార్ శనివారం ఇళ్ల పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సమస్యను పరిష్కరించడమే వైఎస్సా ర్సీపీ లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగిస్తుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అక్కిదాసు కిరణ్,గౌస్,మట్లపూడి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# మద్యం విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ప్రభుత్వ మధ్యాన్ని రహస్యంగా విక్రయిస్తున్న ఒక మహిళతో పాటు మరొక ఇద్దరు వ్యక్తులను శనివారం సెబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను సెబ్ ఏ.ఎస్.పి వెంకటేశ్వరరావు విలేకరులకు తెలిపారు. పాత గుంటూరు బాలాజీ నగర్ జీరో లైన్ కు చెందిన ఆవుల సుజాత అనధికారకంగా మద్యం విక్రయిస్తూ ఉంటుంది. వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యం సీసాలు కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతుంది. ఆమెకు చెల్లెలు కుమారుడు శ్రీనివాసరావు, అతని మిత్రుడు షేక్ మాలిక్ భాష లు సహకరిస్తూ ఉంటారు. రాబడిన సమాచారం మేరకు అధికారులు మద్యం నిల్వలపై దాడులు నిర్వహించి 85 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.12,750 లు వుంటుందని ఏ ఎస్ పి తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన సెబ్ సీఐ విజయ్ కుమార్, ఎస్సై తులసి, హెడ్ కానిస్టేబుళ్లు పోతురాజు, రవీంద్రారెడ్డి, రాజు, లక్ష్మణ్, కానిస్టేబుళ్లు నాగరాజు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, దుర్గా నరసింహారావు, డి.పద్మ లను ఏ.ఎస్.పి అభినందించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగపడ నీ కేంద్ర బడ్జెట్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఉపయోగం లేదని ప్రజాసంఘా నాయకులు అన్నారు. శనివారం దుగ్గిరాల రైలు పేటలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను దగ్ధంచేశారు .ఈ సందర్భంగా పాల్గొన్ననాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్రమైన అన్యాయం చేశారన్నారు .1,27,000 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించిన కార్పొరేట్ వారికే ఎక్కువ కేటాయించార న్నారు .యూరియాకి రాయితీని తగ్గించారని ఎరువుల కోతను పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు .కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రంగాన్ని బడ్జెట్లో కార్పొరేట్ కి అంకెల్లో చూపించిందన్నారు .రైతులు ఆత్మహత్యలకు మోడీ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలే కారణమన్నారు .స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి గత ఎన్నికల్లో ప్ర చారం చేసిన దాన్ని. నేడు తుంగలో తొక్కి రైతుల వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జొన్న శివశంకర్ ,జెట్టి బాలరాజు, భీమవర.పు అంజిరెడ్డి, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు కాజా వెంకటేశ్వరావు, శివసామిరెడ్డి , వేముల వెంకటరామయ్య, సిహెచ్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# పూజిత అకాల మరణం తీరని లోటు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : బాపట్ల జిల్లా వేమూరు మండలంలో ఈ నెల1న గ్రామ వ్యవసాయ సహాయకురాలు బెల్లంకొండ పూజిత అకాలమరణం చెందడంతో శనివారం సాయంత్రం దుగ్గిరాల మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహా యకులు ఆధ్వర్యంలో పూజిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు జి భాను ప్రకాష్ శ్రీవిద్య ,డి వంశీ , రత్నసాగర్ ఇందు ప్రియాంక ,ఇందిర ,సుధా లావణ్య, శిరీష ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బాలశౌరిని కలిసిన బోనబోయిన

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ని శనివారం వారి నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ కలిశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ వ్యవహారాలపై ఇరువురు చర్చించారు. బోనబోయిన వెంట గుంటూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు. ఉన్నారు.

## నాగార్జున వర్సిటీలో ఈవీఎం భద్రత గదుల పరిశీలన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏడు శాసన సభ నియోజకవర్గాలకు , ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓటింగ్ అనంతరం ఈవియంల భద్రత, కౌంటింగ్ ఏర్పాట్లకై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని పలు విభాగాల గదులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గుంటూరు నగర కమిషనర్ కీర్తి చేకూరి తో కలసి శనివారం పరిశీలించారు. ఓటింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచేందుకు మరియు కౌంటింగ్ రోజున ఓట్ల లెక్కింపుపై ఆచార్య నాగార్జున యూనివర్శిటీలోని సివిల్ ఇంజనీరింగ్ , మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ మరియు బి ఆర్కాలజీ బ్లాకులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈవియంల రిసెప్షన్ కౌంటర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, స్పెషల్ కలెక్టర్లు కె.స్వాతి , రవీంద్ర రావు, ఆర్డిఓ పి. శ్రీఖర్, ప్రాజెక్టు డైరెక్టర్లు డీఆర్డీఏ , హౌసింగ్ హరిహరనాథ్ , వేణుగోపాల్ , ఏడి సర్వే నాగశేషు , మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## కొత్త సినిమాల టైటిల్స్ కు మా-ఏపిలో రిజిస్ట్రేషన్



తెనాలి,మేజర్ న్యూస్ : కొత్త సినిమాల టైటిల్స్ కు ఇకనుండి తెనాలి లోని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ (మా - ఏపి)లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని' మా- ఏపి' వ్యవస్థాపకుడు,సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.స్థానిక సుల్తానాబాద్ లోని మా - ఏపి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. సెన్సార్ కార్యాలయం ఈ మేరకు తమకు అంగీకార పత్రం ఇచ్చిందని చెప్పారు.తెలంగాణ,ఆంధ్ర లో ఇప్పటికే రిజిస్టర్ చేయబడిన టైటిల్స్ కు మా - ఏపి ఆమోదం ఇవ్వదని పేర్కొన్నారు.సెన్సార్ బోర్డు ఆమోదం ఉన్న ఏ ఫిలిమ్ ఛాంబర్ లో అయినా ఒకసారి టైటిల్ రిజిస్టర్ అయితే అదే టైటిల్ ను వేరొక నిర్మాణ సంస్థకు ఇవ్వడం ఎంతమాత్రం జరగదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చలన చిత్ర అభివృద్ధి సంస్థ ద్వారా ఆయా నిర్మాణ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా లొకేషన్ లను ఇస్తున్నట్లు చెప్పారు.గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసిందని దిలీప్ రాజా వివరించారు.తమవద్ద పోస్ట్ ప్రొడక్షన్ చేసుకున్న సినిమాలకు పబ్లిసిటీ, డ్యూరేషన్ సర్టిఫికేట్,లాబ్ లెటర్ ఇవ్వబడుతు%శీ%దని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రలో సినీ పరిశ్రమ అభివృద్ధికి తాము ఎంతగానో కృషి చేస్తున్నామని,ప్రభుత్వం తమ విన్నపాలను పరిగణలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.నిర్మాతలకు కావలసిన నైతిక సదుపాయాలను కల్పించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ లో నివాసం ఉంటున్న సినిమా కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమావేశంలో వర్ధమాన నటి టీనా చౌదరి,మహేశ్వరి,నటులు మిలటరీ ప్రసాద్,అమీర్ చౌధురి,మన్నే సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నిషియన్ ప్రవర్తనపై డిపిఎంఓ విచారణ - చుక్కా రత్నమనోహన్

తెనాలి రూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన ఉన్నం ధర్మారావు ను గత నెల 17వ తేదీన అదే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్ గా పనిచేసే పి.మురళీకృష్ణ కులదూషణ చేశారని ధర్మారావు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.ఇదిలావుండగా ఇదే సమస్యను ధర్మారావు గ్రామ పిహెచ్సి వైద్యాధికారికి పిర్యాదు చేయగా వారు డిఎంహెచ్ఓకి పంపారు. అదే విషయమై శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రామింగ్ పర్యవేక్షణ అధికారి చుక్కా రత్నమనోహన్ ఆసుపత్రిని సందర్శించారు. తొలుత ఉన్నం ధర్మారావును ఏం జరిగిందని విచారణ చేశారు.అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారుల దగ్గర నుంచి ఏం జరిగిందో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా



రత్నమనోహన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ధర్మారావు చూసిన అస్లీల దృశ్యాలపై విచారణ చేశామని త్వరలోనే దీనిపై నిజనిర్ధారణ ప్రాథమిక అంశాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలా లేదా అనే అంశాలను త్వరలోనే వెల్లడిస్తానని చెప్పారు.ఇతనిపై పాత ఫిర్యాదులు కూడా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ గత కొన్నేళ్ళుగా బీపి,షుగర్ లతో బాధపడుతూ ఆసుపత్రికి వస్తున్నానని అలా వచ్చే క్రమంలో ఆసుపత్రిలో పని చేసే ల్యాబ్ టెక్నిషియన్ ఆసుపత్రికి సంబంధం లేని స్త్రీతో అసభ్యకరంగా,శృంగారంతో ఉన్న ఆ ఇద్దరిని చూసి బాధ ప డ్డా న న్నా రు. అ నం త రం వైద్యాధికారులకు పిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఆసుపత్రిలో అతను చేసే కార్యకలాపాలకు మద్దతు నిలవడం దుర్మార్గమన్నారు.అతనికి మద్దతు తెలుపుతున్న వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని,ల్యాబ్ టెక్నిషియన్ విధుల నుంచి తొలగించాలని లేదంటే ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తానన్నారు.

## ఘనంగా సాయిబాబా మందిర 18వ వార్షికోత్సవం - పెదవడ్లపూడి







మంగళగిరి, మేజర్ న్యూస్ దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధిగాంచిన పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిరం 18వ వార్షికోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ పాతూరి నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం స్వామివారికి పాలాభిషేకంతో వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమైయ్యాయి. రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మ ప్రచారక్ ఆధ్వర్యంలో అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్నలకు పెద్దలకు వినోదాన్ని అందించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ,మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ,పుల్లారావు సిసోడియా, మాజీ మంత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ , ఐలాపురం రాజా, మంగళగిరి వైకాపా ఇంచార్జ్ గంజి చిరంజీవి, బిజెపి జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాతూరి శ్రీనివాసరావు, జవ్వాది సుబ్బారావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఉద్యోగుల ప్రాణాలు తీసే జగన్ ప్రభుత్వం

మంగళగిరి, మేజర్ న్యూస్: వైకాపా నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకి వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారని, ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగుల అడ్డు తొలగించుకుంటున్నారని మండిపడ్డారు. వైకాపా నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోండి, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని నారా లోకేష్ భరోసా ఇచ్చారు. విశాఖజిల్లాలో వైకాపా భూ అక్రమాలకు సహకరించలేదని వైకాపా నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యని అత్యంత దారుణంగా చంపేయడం జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తేలిపోయింది. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బి పూజిత ఆత్మహత్యకు కారణం వైకాపా నేతలు ఎరువులు ఎత్తికెళ్లిపోవడమే. బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని బలిగొన్నది వైకాపా నాయకులే. విజయనగరం జిల్లా రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్ పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృష్ణని మాయచేసి వైకాపా నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారు. ఉన్నతాధికారులు సిమెంటు లెక్క చెప్పమంటూ ఒత్తిళ్లు, వైకాపా నేతలు దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరించడంతో రామకృష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారు. ఇది వైకాపా నేతలు చేసిన హత్య కాదా? అని లోకేష్ ప్రశ్నించారు. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్‌ని ఎలా వెంటాడి వేధించి చంపారో దేశమంతా చూసిందని, డాక్టర్ అచ్చెన్న వంటి దళిత మేధావిని అంతమొందించింది జగన్ నరహంతక సర్కారేనని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం ఉద్యమించిన ఉపాధ్యాయులపై కక్ష కట్టి బోధనేతర పనులు అప్పగించడం, 13 యాప్‌లతో పని ఒత్తిడి పెంచి వందలాది టీచర్ల మరణాలకు కారణమైన జగన్ ఫ్యాక్షన్ సర్కారు అంతానికి ఇంకా 2 నెలలే సమయం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులు..ఉపాధ్యాయులు ఆత్మస్థైర్యంతో ఉండాలని... తప్పులు చేసిన వైకాపా నేతలు కాలరెగరేసుకుని తిరుగుతుంటే..ఏ తప్పూ చేయని మీరెందుకు ఆత్మహత్యలకు పాల్పడాలని లోకేష్ ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నించారు. త్వరలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులను వేధించిన వైకాపా నాయకుల్ని కఠినంగా శిక్షిస్తామని లోకేష్ అన్నారు.

## నారా లోకేష్ సహకారంతో ఫాబ్రికేషన్ శ్రామికులకు ఐదు వెల్డింగ్ మెషిన్‌ల అందజేత



మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి పట్టణం 13,28,29 వ వార్డులకు చెందిన ఫాబ్రికేషన్ వర్క్ చేయు పఠాన్ ఇమ్రాన్ ఖాన్, షేక్ అహ్మదా, శీలం ప్రభాకర్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, షేక్ ఖాదర్ వలి లు తమకు వెల్డింగ్ మెషిన్ లను అందజేయవలసిందిగా నారా లోకేష్ గారికి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. పఠాన్ ఇమ్రాన్ ఖాన్, షేక్ అహ్మదా, శీలం ప్రభాకర్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, షేక్ ఖాదర్ వలి వెల్డింగ్ మెషిన్ లను శనివారం సాయంత్రం నియోజకవర్గ టీడీపీ కార్యాలయము దా ఎంఎస్-ఎస్ భవన్ టీడీపీ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గ టీడీపీ నాయకులు కేసంనేని శ్రీ అనిత, గోవాద దుర్గారావు, షేక్ రియాజ్,ఆరుద్ర భూలక్ష్మి,మంచికలపూడి వైష్ణవి, దిడ్ల సత్యానందం,షేక్ సుభాని, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, బొర్రా కృష్ణ వందన,గడ్డిపాటి అపర్ణ, వాసా పద్మ, అప్పల శాంతి, గుంటి నాగరాజు, ఈపూరి రవి,వనమా సురేష్, తురకా వీరశేఖర్, కోపూరి రాంబాబు తదితరులు ఉన్నారు

# జగన్ రెడ్డి జైలుకెళ్లడానికి సిద్ధమా - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 51వ డివిజన్ శారదా కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాలను శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్న నసీర్ మాట్లాడుతూ తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్లు దోచుకున్న జగన్ రెడ్డి 32 ఈడీ కేసులు ఉన్నా జగన్ రెడ్డి ఈరోజు మాయమాటలతో అబద్ధపు మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలో అరాచక పాలన సృష్టిస్తూ దోచుకో దోచుకో అనే పద్ధతిని అవలంబిస్తూ రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేస్తున్నాడని ఈరోజు ప్రజల ముందుకి మళ్ళీ కొత్త నాటకంతో సిద్ధమని వస్తున్నాడని ప్రజాక్షేత్రంలో ప్రజలకి ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతాడని జగన్ రెడ్డి దేనికి సిద్ధంగా ఉన్నాడో సమాధానం చెప్పాలని అభివృద్ధి లేకుండా చేయడానికి సిద్ధమా రాజధాని లేని రాష్ట్రంగా చేయడానికి సిద్ధమా ప్రజలను దోపిడీ చేయడానికి మళ్లీ సిద్ధమా లేక చంచల్గూడా జైలుకి వెళ్లడానికి మళ్లీ జగన్ సిద్ధంగా ఉన్నాడా అని ప్రశ్నించారు రాష్ట్ర అభివృద్ధి యువత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేసే ఈ సైకో రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ముప్పవరపు భారతి, సమత, రాచకొండ లక్ష్మయ్య, మహంకాళీ నరసింహ, బాబు రావు,నాయుడు మధు, బొంతల సాయి, షైక్ రఫీ, షరీఫ్, కొంపల్లి నాగరాజు, కొక బాలాజీ, సైదులు, రాజు, బలరాం, గండికోట బాబు, కోటపాటి ప్రభాకర్,పొదిలి రమేష్,ఉప్పుటూరు వెంకటేష్, గుడిపల్లి వాణి, శ్రీను నాయక్ మరియు జనసేన నాయకులు :- సంకరశెట్టి లక్ష్మయ్య, రాజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

# బాలశౌరిని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నేతలు

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిని గుంటూరు పట్టణంలోని వారి కార్యాలయంలో జనసేన నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసినారు. జనసేన పార్టి లో చేరుతున్న సందర్భంగా జనసేన పార్టి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య , గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు , గుంటూరు 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ, 16వ డివిజన్ అధ్యక్షులు



విష్ణుమొలకల అంజినేయలు, దేగల ఉదయ్ చంద్రరావు, శివాలశెట్టి శ్రీనివాసరావు, నగర కార్యదర్శులు, పావులూరి కోటేశ్వరరావు, బండారు రవీంద్ర, తోటి కార్తీక్, సొసైటీ మాజి అధ్యక్షులు ఆకుల వీరాఘవయ్య , 16వ డివిజన్ కమిటీ నాయకులు కుర్రా రవి, సవరం రమేష్, నాంఛారయ్య , దాది అంజిబాబు , తదితరులు కలిసి అభినందనలు తెలియజేసినారు.

# అంబేద్కర్‌కు నిజమైన వారసుడు జగనన్నే - మంత్రి విడదల రజిని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అంబేద్కర్‌కు నిజమైన వారసుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరులోని 49వ డివిజన్‌లో శనివారం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. చంద్రమౌళి నగర్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బాణసంచా పేలుళ్లు, డీజే మోతలు, తీన్‌మార్ చప్పుళ్లతో ఆ ప్రాంతమంతా మార్మోగి పోయింది. వీధిపొడవునా కురిసిన పూల వర్షం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ తెలుగు ప్రజలు గర్వపడేలా అంబేద్కర్ స్మృతి వనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి నిర్మించారని తెలిపారు. ఏకంగా రూ.400 కోట్లతో 19 ఎకరాల్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు బడగు, బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని ఎంతగానో పెంపొందిస్తుం దని వెల్లడించారు. జగనన్నే మన ధైర్యం మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మనందరి ధైర్యం అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనం చేసిన మంచే మనల్ని గెలిపిస్తుందని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఇంటి ఆడపచులా తాను అందరికీ, అన్ని వేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. గుంటూరు పశ్చిమలో తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. విద్యా, వైద్యం రంగాల్లో గుంటూరు ప్రాముఖ్యతను మరింతగా పెంచుతామని తెలిపారు. ఐటీని కూడా గుంటూరు లో అభివృద్ధి చేసే విషయంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మేయర్ కావటి శివ నాగమనోహర్ నాయుడు మాట్లాడుతూ జగనన్నతో నే సంక్షేమ ఫలాలు పేదలకు దక్కుతాయన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు లాల్ పురం రాము మాట్లాడుతూ జగన్ గెలుపు జనం గెలుపు అని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షు లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

మేడికొండూరు, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన మేడికొండూరు ఈద్గా సమీపంలో శనివారం జరిగింది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మేడికొండూరు గ్రామానికి చెందిన నెలకుదిటి గోపి, నెలకుదిటి దీపక్ ఇరువురు ద్విచక్ర వాహనంపై సత్తెనపల్లి నుండి మేడికొండూరుకు వస్తున్నారు. ఈ క్రమంలో మేడికొండూరు ఈద్గా సమీపంలో చేరుకునేటప్పటికీ ముందుగా వెళ్తున్న లారీ హఠాత్తుగా ఆగడంతో ద్విచక్ర వాహనం వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంపై ఉన్న గోపి, దీపక్ లకు తీవ్ర గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మేడికొండూరు



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ - పడవల మహేష్



మంగళగిరి మేజర్ న్యూస్: ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్ రెడ్డి డీఎస్సీ పేరుతో కొత్త డ్రామాకు తెర లేపారని మంగళగిరి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా జగన్ రెడ్డి మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని ఎద్దేవా చేశారు. అదిగో మెగా డీఎస్సీ ఇదిగో మెగా డీఎస్సీ అంటు ఊరించి ఐదేళ్ల తర్వాత నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో 50, 892 ఖాళీలుంటే, 6100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమేనని అన్నారు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించలేని జగన్ చేతకానితనంతోనే రాష్ట్ర వ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నో ఉద్యమాల ఫలితంగా అప్రెంటీస్ విధానాన్ని గత ప్రభుత్వం రద్దు చేయగా, వైసీపీ ప్రభుత్వం మళ్లీ తీసుకురావడం అన్యాయం, అక్రమమని ధ్వజమెత్తారు. టీడీపీ రాష్ట్రాన్ని పెట్టుబడులకు హబ్‌గా మార్చితే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయికి హబ్‌గా మార్చారని మండిపడ్డారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ లోనే ఉండటం జగన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం అని అన్నారు. అధికార వైసీపీ నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్గింగ్ జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కడం కాదని... ప్రజలు ఎన్నికల్లో బటన్ నొక్కి రిటన్ గిఫ్ట్ ఇస్తారని పడవల మహేష్ అన్నారు.

# ఈనెల 9,10,11 తేదీల్లో బీజేపీ పల్లెల్లో బస



తెనాలి, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ పల్లెకి పోదాం కార్యక్రమం నిర్వహణ సంభందించి శిక్షణ కార్యక్రమం రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో మండల అధ్యక్షుడు కడియాల నందకిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భాజపా అధికార ప్రతినిధి పాటిబండ్ల రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9,10,11 తేదీల్లో జరగనున్న పల్లెకు పోదాం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని 24 గంటలు ఒక గ్రామంలో ఉండి ఆ గ్రామంలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రజలను కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల అభ్యున్నతి కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయటం ద్వారానే ఈ రాష్ట్రాన్ని అభవృద్ధి చేసుకోగలమని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కటారి వాసుదేవ నాయుడు, కొత్తపల్లి యోగానంద కిషోర్, కాలిశెట్టి రమేష్, వీరయ్య, నరసయ్య, బ్రహ్మయ్య, ఉదయ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ షేక్ కాలేషాబి మహబూబ్ సుబానీలకు సత్కారం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం విశ్వనాథ సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో శనివారం విద్యాసుందరి బెంగు ళూరు నాగరత్నమ్మ స్మారక పురస్కారాన్ని పద్మశ్రీ షేక్ కాలేషాబి, మహబూబ్ సుబానీలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ ఛైర్మన్ డాక్టర్ మద్దినేని సింహకౌటిల్య చౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వి.వి.ఐ.టి. విద్యాసంస్థల ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వాసిరెడ్డి అరుణప్రియ, అతిథులుగా సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వంర్రావు, మోదుగుల రవికృష్ణ, డాక్టర్ శెట్లం చంద్రశేఖర్ తదితరులు పాల్గొని షేక్ మహబూబు సుభాని, కాలేషాబి దంపతులను నాగరత్నమ్మ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం జరిగిన నాదస్వర కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది.

# మీరు అనుకున్నది సాధించేయండి

**ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం**

**నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలి : ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్**

**మనసుకు తెలిసినంతంగా మరెవరికి తెలియదు: ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రా సాయి మాధవ్**

**భవిష్యత్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానిదే : విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య**

**విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్-2కే24**

**క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థి లోకం**

**విజేతలకు ట్రోఫీలు, రూ.15 లక్షల నగదు బహుమతులు అందజేత**





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఉత్సాహం ఉరిమింది. క్రీడా సంద్రంలో యువత తడిసి ముద్దయింది. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అదరహో అనిపించారు. కళాకారుల సందడి,



క్రీడాకారుల అత్యుత్తమ ప్రదర్శనలతో చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మరోసారి ఆటల మైదానంలో తనదైన ముద్రను చాటుకుంది.



యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. ఆటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ట్రోఫీలను, రూ.15 లక్షల నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులందరూ మీ జీవితంలో ఏమవ్వాలనుకుంటున్నారో అది సాధించేయండని ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎప్పుడు నవ్వుతూ సంతోషంగా




ఉండాలన్నారు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచిస్తూ... వీలైనంత వరకు పక్క వాళ్లతో సంతోషంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు. నేనైతే ఇప్పటివరకు నాకు నచ్చిన



పనిని మాత్రమే చేస్తున్నానని తెలియజేసారు. మీకు ఏ రంగంలో ఇష్టం ఉంటే ఆ రంగంలోకి వెళ్లిపోండని విద్యార్థులకు సూచించారు.

**నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలి: ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్**

ప్రతి ఒక్క విద్యార్థికి జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలని ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో మక్కువ చూపించాలని పిలుపునిచ్చారు. ఆటలలో విద్యార్థులు సమూహంగా ఆడటం వలన నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలియజేశారు. విద్యార్థులు అందరూ క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు.

**మనసుకు తెలిసినంతంగా మరెవరికి తెలియదు: ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రా సాయి మాధవ్**

మీకు ఏం కావాలో మీ మనసుకు తెలిసినంతంగా మరెవరికి తెలియదని ఇండియన్ స్క్రీన్ రైటర్ బుర్రా సాయి మాధవ్ అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సాయి మాధవ్ మాట్లాడుతూ మీ మనసు ఏది చెబితే అది ఖచ్చింతంగా వినండని, ఎవ్వరి మాట అస్సలు వినొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి మనిషిలోనే రైటర్, డైరక్టర్, యాక్టర్, డాక్టర్, పొలిటీషియన్, ఇంజినీర్ ఉంటారని... కాకపోతే అందులో మీలో ఎవరున్నారనది మీకే తెలియలన్నారు. నాలో రైటర్ ఉన్నాడని నాకు తెలిసింది కాబట్టే నేను రైటర్ అయ్యానని వెల్లడించారు.



మీలో ఎవరున్నారనేది పట్టుకోవాలన్నారు. ప్రతి మనిషిలోను ఒక నటుడుంటాడని పేర్కొన్నారు. అబద్ధమే ఒక నటనని, మనలో కూడా నటుడున్నాడనే విషయం గ్రహించి... దానిని జీవనోపాధికి మలుచుకున్న వాళ్లే నేడు సూపర్ స్టార్లుగా చెలామని అవుతున్నారని తెలిపారు.

**భవిష్యత్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగానిదే : విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య**

భవిష్యత్‌లో ప్రజలందరూ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంవైపు రావడానికి ప్రయత్నిస్తారని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను ఉపయోగించుకుంటే జీవితంలో ముందుకు దూసుకెళ్లి పోవచ్చన్నారు. ప్రస్తుతం ఐటీ రంగంలో ఎన్ని అవకాశాలున్నాయో రానున్న రాజుల్లో ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కూడా అన్ని అవకాశాలు వస్తాయన్నారు.

**విజ్ఞాన్ మహోత్సవ్ 2కే23 విజేతలు**

జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 75 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించారు. మహోత్సవ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తిరుపతి ఎస్వీ కాలేజీ విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతి సాధించింది. రన్నరప్‌గా కేఎల్‌యూ, మూడో స్థానంలో ఎస్ఆర్ఎమ్-ఏపీ జట్లు నిలిచాయి. 100 మీటర్ల పరుగు పందెంలో పీ.మోహన్ (విక్టోరియా ఫార్మసీ కాలేజీ), పీ.సందీప్ (ఎంబీయూ), ఆర్.ఉదయ్ కుమార్ రెడ్డి (



విజ్ఞాన్స్ యూనివర్సిటీ)లు విజేతలుగా నిలిచారు. 800 మీటర్ల పరుగు పందెలంలో శ్యామ్ కుమార్ (బీఈసీ), కే.దుర్గా ప్రసాద్ (ఆదిత్య యూనివర్సిటీ), ఎస్.నాగ సత్తిబాబు (ప్రగతి కాలేజ్) లు విజేతలుగా నిలిచారు. 4 " 100 రిలే పరుగు పందెంలో ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ, విక్టోరియా ఫార్మసీ, విజ్ఞాన్స్ యూనివర్సిటీలు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. 100 మీటర్ల ఉమెన్స్ పరుగు పందెంలో బీ.నందిని (వీసీఈఎన్), వీ.భవాని (విక్టోరియా ఫార్మసీ కాలేజీ), బీ.విజయలక్ష్మి ( వైజాగ్ ఉమెన్ విజ్ఞాన్)లు విజేతలుగా నిలిచారు. 4 " 100 రిలే మహిళల పరుగు పందెంలో ఆదిత్య



ఇంజినీరింగ్ కాలేజీ, కేఎల్‌యూ-ఏపీ, వీఐఈడూబ్యూ విజేతలుగా నిలిచాయి.

వందకుపైగా విద్యాసంస్థల నుంచి వచ్చిన విద్యార్థులు మహోత్సవ్‌లో పాల్గొనేందుకు పలు రాష్ట్రాలకు చెందిన వందకుపైగా యూనివర్సిటీలు, కళాశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు. 10వేల మందికి పైగా విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో పాల్గొన్నారు. సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.15 లక్షల విలువైన నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో విభాగాలను పరిశీలించిన ఎస్పీ తుషార్ డూడి

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రూరల్ జిల్లా పోలీసు కార్యాల యం, చిల్డ్రన్ రీడింగ్ రూం, ఏఆర్ ఆఫీసర్ రూం, కమ్యూనికేషన్ ప్రాంత%శీ%, ఏటిఎం సెక్షన్ చుట్టూ ప్రక్కల ప్రాంతాల్లో పర్యటించారు. అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాలకు



సంబంధించిన మరియు పోలీస్ గుడారాలను నిల్వ ఉంచే ప్రాంతాలను పరిశీలించారు. కార్యక్రమంలో డి సి ఆర్ బి డిఎస్పి శ్రీనివాసరావు, ఆర్ ఐలు థామస్ రెడ్డి, రమేష్ కృష్ణన్, గుంటూరు స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటరావు, యస్పి సిసి ఆదిశేషు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## తుళ్లూరు లో జనసేన మండల కమిటీ సమావేశం

తుళ్లూరు మేజర్ న్యూస్ : తుళ్లూరు జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు యర్రగోపుల నాగరాజు ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు శనివారం జరిగినఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ కోర్డినేటర్ బేతపూడి విజయ్ శేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు జనసేన పార్టీ బలోపేతం కోసం అందరు సమిష్టిగాపనిచేయాల్సి ఉందన్నారు తుళ్లూరు మండలంలో జనసేన పార్టీని బలోపేతంచెయ్యటానికిఅందరూ కృషి చేస్తామని తెలియచేసారు

# రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం తెలుగుదేశం, జనసేన పార్టీల మిని మానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అవనిగడ్డ 3,6 వార్డులలో ఇంటింటికి పంపిణీ చేసి మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పాలనలో వ్యవస్థను విధ్వాంసం చేయడం తప్ప సాధించింది ఏదీ లేదని ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతున్న జగన్ రెడ్డిని బటన్ నొక్కి తరిమేసి అభివృద్ధి బంధావుడు చంద్రబాబుని గెలిపించుకోవాలని రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చెప్పుకోలేని పరిస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని, తెలుగుదేశం పార్టీ ఆధికారంలోనికి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాన్ని వివరించారు. ఉచిత ఆర్‌టిసి ప్రయాణం, బిసి రక్షణ చట్టం, అన్నదాత, ఉచిత సిలెండర్లు, మహాశక్తితో ఇచ్చే ఆడబిడ్డ నిధి, చదువులకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. చంద్రబాబు సంపద సృష్టించి పేదలను సంపన్నులుగా మార్చేందుకు ప్రణాళిక రచించారని, సంపద సృష్టించగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీ నారాయణ, మాజీ జడ్.పి.టి.సి కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి బి కనకదుర్గ, మహిళా నేతలు యాసం లంకమ్మ తదితరులు పాల్గోన్నారు.

# లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సదస్సు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కార్మిక వర్గం దానంతట అదే వర్గ స్పృహ సంతరించుకోదని కార్మిక వర్గానికి అవసరమైన వర్గ చైతన్యం బయటనుంచి కల్పించాలనేది" లెనిన్ మూల సూత్రీకరణలో ఒకటని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ టి. చంద్రపాల్ పేర్కొన్నారు. సిద్ధాంత వేత్త, కార్యదక్షుడు, మేథావి, ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవ నేత కా॥ లెనిన్ శత వర్ధంతిని పురస్కరించుకుని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, మచిలీపట్నం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టి. చంద్రపాల్ పాల్గొని ప్రసంగిస్తూ, ఉద్యమం విజయం సాధించాలంటే కార్మిక వర్గం తన సహజ మిత్రులైన రైతాంగాన్ని ఉద్యమోన్ముఖులను చేయడం అనివార్యమని గుర్తించి కార్మిక, కర్షక మైత్రికి సైద్ధాంతికంగానూ, ఆచరణాత్మకంగానూ పునాదులు వేసిన వ్యూహకర్త లెనిన్ అని వివరించారు. కార్మికులు జీవన స్థితి మెరుగుపరచుకోవడానికి, వేతనాలు పెంచుకోవడానికి, పనిగంటలు తగ్గిం చుకోవడానికి, దాడుల నుంచి రక్షించుకోవడానికి వర్గ దృక్పథం తప్ప ప్రత్యామ్నాయం లేదని లెనిన్ మహాశయుడు బోధించారని తెలిపారు. కార్మిక వర్గం శక్తివంతంగానూ, హృదయపూర్వకంగా ఐక్యతకోసం కృషిచేస్తే జాతి, మతాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ కార్మికులందరితో కలసి అపూర్వ ఐక్యత నిర్మించగలమని సైద్ధాంతికంగా నిరూపించిన సిద్ధాంతకర్త కా॥ లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, బి. శ్రీనివాస్, ఎస్.వి. రత్నారావు, వై. స్వామినాథ్, పి. నాగయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.

# ఘనంగా పలగాని ప్రభాకర్ 14వ వర్ధంతి వేడుకలు



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** బిటిఆర్‌ఎస్ రోడ్డు సమీపంలో గల పలగాని ప్రభాకర్ విగ్రహం దగ్గర శనివారం పలగాని ప్రభాకర్ 14వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర పలగాని ప్రభాకర్ విగ్రహానికి, ప్రక్కన ఉన్న చిన్నారి వారి కుమార్తె నాగవైష్ణవి విగ్రహాలకు,ఆనాడు హత్యకు గురైన డ్రైవర్ లక్ష్మణ్ విగ్రహాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, ఫ్రూట్స్ పంపిణీ చేసి, పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ పలగాని ప్రభాకర్ ఆనాడు పెద్ద ఎత్తున సమాజ సేవ చేస్తూ, ఆర్థికంగా వెనుకబడినటువంటి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, వారి కుటుంబంలో ప్రతిభ కలిగి, చదువుకోవాలని ఆకాంక్ష కలిగినటువంటి పిల్లలకు ఆర్థిక సహాయం చేసి, చదువు చెప్పించటమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే టువంటి విధముగా,అనేకమందిని పైకి తీసుకొని వచ్చినటువంటి వ్యక్తి పలగాని ప్రభాకర్ రని, పలగాని ప్రభాకర్ మంచి స్నేహశీలని,స్నేహానికి విలువ ఇస్తూ, ప్రతి ఒక్కరితో సొంత అన్నా,తమ్ముడి కింద మలిగేటువంటి వ్యక్తి అని,ఆయన చేసినటువంటి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఆనాడు కుల, మతాలకు అతీతంగా సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా ముందుకు సాగాలని, శాంతియుత మార్గంలో ముందుకు సాగడమే కాకుండా, అనేక రకాలైనటువంటి వ్యాపారాలు చేస్తూ,ఆ వ్యాపారాల ద్వారా ప్రతి ఒక్కరికి కూడా వ్యాపారాల్లో మెలకువలను నేర్పిస్తూ,వ్యాపారాల గురించి చెబుతూ అనేక మందికి స్వయంగా ఆర్థిక సహాయం చేసి, వ్యాపారాలు చేపించినటువంటి మంచి వ్యక్తి పలగాని ప్రభాకర్ అని, పలగాని ప్రభాకర్ తో తనకు చాలా సన్నిహిత సంబంధాలు ఉండేవని, కుటుంబపరమైన టువంటి సంబంధాలు కూడా ఉండేవని, ఆయన చేసినటువంటి సేవలను కొనియాడుతూ,ఆనాడు కూతురు నాగవైష్ణవిని, డ్రైవర్ లక్ష్మణ్ ని హత్య చేసిన హంతకులు నేటికీ కూడా జైల్లో మగ్గుతున్నారని, ఆనాడు చిన్నారి నాగవైష్ణవిని డ్రైవర్ను హత్య చేయడం చాలా దారుణమైనటు వంటి ఘటనని, దానిని తలుచుకుంటే ఈనాటికి కూడా చాలా బాధపడుతున్నామని, ఆ మరణ వార్త తెలిసి పలగాని ప్రభాకర్ గుండెపోటుతో మరణించడం ఇంకా బాధించిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, భవిష్యత్తులో వారికి అంకితం ఇచ్చేటువంటి నివాళి,వారు అనుకున్నటువంటి లక్ష్యాలను మనందరం కూడా సాధించడమేనా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివ రావు, దావు బుజ్జి,జోగి నాగేశ్వరరావు, పలగాని సీతారామయ్య, పలగాని శివ, బెజవాడ తిరుపతి,ఇప్పిలి మోహన్,పిరియ సోమేశ్వరరావు, పడమటి రామకృష్ణ,లబ్బా వైకుంతం,ఇమ్మిడి రాము, చలమల శెట్టి శ్రీనివాస్,కట్ల వేణు,శొంఠి ఈశ్వరి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా 30వ వారం పూర్తి చేస్తున్న అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 30 వ వారం అన్నసంతర్పణ కార్య క్రమం ముగిసింది. ఆంధ్రుల అన్నపూర్ణ డొ క్కా సీతమ్మను ఆద ర్శంగా తీసుకుని జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి శనివారం వంతెన సెంటర్‌లోని పెట్రోల్ బంక్ వద్ద గరికిపాటి రామ్, వివేక్, మిత్ర బృందం ఆద్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా గరికిపాటి దశరథ రామయ్య–గరికిపాటి కామేశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవళ్ళు శిఖరం దినేష్, గరికిపాటి రామ్ వివేక్‌ల ఆద్వర్యంలో అన్నసంతర్పణ నిర్వ హించగా 200 మంది నిరుపేదలు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గో న్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాణు, తోట ఆంజనే యులు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావు, తుంగల నరేష్ లతో పాటు పలువురు జనసైనికులు వారి సేవలందించారు.

## బ్యాట్‌మెంటేన్ పురుషుల విభాగంలో ద్వితీయ స్థానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో నియోజకవర్గానికి బ్యాట్‌మెంటేన్ పురుషుల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గన్నవరంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో సింహాద్రి పోతరాజు, కళ్యాణ్‌లు బ్యాట్‌మెంటేన్‌లో ద్వితీయ స్థానం సాధించగా, మహిళల బ్యాట్‌మెంటేన్ జట్టు జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. వల్లభనేని భార్గవి, గంజాల అనూషలు తృతీయ స్థానం సాధించగా, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన నియోజకవర్గ జట్టును శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, సింహాద్రి పోతరాజు, కళ్యాణ్, వల్లభనేని, భార్గవి, గంజాల అనూషలను, పిడిలను అభినందించారు. ఈ విజేతలకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్.డి.ఓ వాణి కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిలు బాణు ప్రకాష్, మునగాల ఉదయ్, ఇ.ఓ.పి.ఆర్.డి శైలజా కుమారి మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నందిగామలో సీపీఎం విరాళాలు సేకరణ



**నందిగామ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ :** సీపీఎం ఆద్వర్యంలో శనివారం సాయంత్రం నందిగామ రైతు పేటలో విరాళాలు సేకరణ చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల నుండి స్వచ్ఛందంగా విరాళాలు సేకరణ చేశారు. సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతర పోరాడుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్న నియంత్రణ చేయటం లో ప్రభుత్వాలు విఫలమైనాయని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోపారని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలు భారీగా పెంచారన్నారు. ఇంటి పన్నులు పెంచారన్నారు. తక్షణమే పెంచిన ధరలు, పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, గోపి నాయిక్,పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

